www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305


# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | శుక్రవారం 23, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 238 | పేజీలు: 08 | వెల: 5/-

## గ్రూప్-1పై తీర్పు వాయిదా



**హైదరాబాద్,జనవరి 22(వార్త వేదిక సూర్య):** గ్రూప్-1 పై గురువారం తెలంగాణ హైకోర్టు తీర్పు వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది. తీర్పు ఇంకా రెడీ కాలేదని హైకోర్టు డివిజన్ బెంచ్ వెల్లడించింది. గ్రూప్-1 పై వెలువరించాల్సిన తీర్పును వచ్చేనెల 5కు వాయిదా వేసింది. హైకోర్టు తీర్పుతో 563 మంది గ్రూప్-1 అధికారుల భవితవ్యం తేలనున్నది. టీజీపీఎస్సీ 2024 లో గ్రూప్ 1 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలో అవకతవకలు జరిగాయని హైకోర్టును ఆశ్రయించారు సెలెక్ట్ కాని అభ్యర్థులు. విచారణ అనంతరం సెలెక్షన్ లిస్టును రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది హైకోర్టు డివిజన్ బెంచ్. గత నెల 30 న పూర్తి వాదనలు విన్న హైకోర్టు డివిజన్ బెంచ్.. ఇవాళ నిర్ణయం వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది.

# వనదేవతల జాతరకు అన్నీ సిద్ధం

- జాతరకు ముందే తరలివస్తున్న భక్తులు
- మేడారం గిరిజన జాతరకు భారీగా ఏర్పాట్లు
- బెల్లం కొనుగోళ్లకు విపరీతమైన గిరాకీ

**ములుగు,జనవరి22(వార్త వేదిక సూర్య):** మేడారంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. ఈ ఏడాది జనవరి 28 నుంచి జనవరి 31 వరకు జరగనుంది. కోట్లాది మంది భక్తులు వనదేవతలను దర్శించుకునేందుకు వస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం 4వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు వస్తారనే అంచనాతో తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో ఏర్పాట్లు చేస్తోంది.గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీని తట్టుకునేలా క్యూలైన్లను వెడల్పు చేశారు.

జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించారు. ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అడవిలో తాత్కాలిక వైద్య శిబిరాలు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక గ్రిడ్లను ఏర్పాటు చేశారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా ఇబ్బంది కలగకుండా వేల



మంది సిబ్బందితో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ జాతర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుంచి కులమతాలకు అతీతంగా కోట్లాది మంది భక్తులను ఆకర్షిస్తూ.. సమ్మక్క-సారక్కల త్యాగాలను, గిరిజన

సంస్కృతిని సజీవంగా నిలబెడుతోంది. కాకతీయుల కాలం నుంచి ఇప్పటి వరకు మేడారం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉంది. గిరిజన ఆదివాసీ జాతర సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతరకు అన్నీ సిద్ధమవుతున్నాయి. జాతర సమయం సమీపిస్తున్నకొద్దీ అధికార యంత్రాంగం భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ముమ్మరం చేసింది. రెండేళ్లకోసారి నిర్వహించే జాతర వేడుకలు మాఘశుద్ధ పౌర్ణమికి ముందు నాలుగురోజులపాటు సమ్మక్క-సారలమ్మ జాతరను భక్తులు కోలాహలంగా జరుపుకుంటారు. పేరుకే గిరిజన జాతర అయినప్పటికీ అన్నివర్గాలకు చెందిన భక్తులు భక్తిశ్రద్ధలతో వనదేవతలకు పూజలు చేస్తారు.ఈనెల 28నుంచి సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా తల్లులను దర్శించి మొక్కులు చెల్లించడానికి భక్తజనం సిద్ధమవుతున్నారు. వనదేవతలకు బెల్లం కొనుగోలు చేసి భక్తులు పంచిపెడుతున్నారు. దీంతో బెల్లందుకాణాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మార్కెట్లో 10కిలోల బెల్లంముద్దలు రూ.50 కిలో అయితే రూ.55వరకు అమ్మకాలు కొనసాగుతున్నాయి. దీంతో బెల్లం అమ్మకాలకు గిరాకీ పెరిగింది. దీనిని బంగారంగా భావించి అమ్మవార్లకు సమర్పిస్తారు.



## కాలిబాట నుండి కార్ల వరకు

- ఎడ్ల బండి నుండి హెలికాప్టర్ వరకు మేడారం రాకడ
- హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు,జనవరి 22(వార్త వేదిక సూర్య):** మేడారంలోని సమ్మక్క సారలమ్మను దర్శనం చేసుకోవడానికి వచ్చే భక్తులు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ

మిగతా 2లో..



## ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమితో సీఎం రేవంత్ భేటీ

- తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను వివరించిన సీఎం
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ రోడ్‌మ్యాప్‌పై వివరణ
- హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహణకు విజ్ఞప్తి

**హైదరాబాద్,జనవరి 22(వార్త వేదిక సూర్య):** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంఎండీ జెరెమి జర్గన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని కోరారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఎకనామిక్ ఫోరం బృందం ఆయనకు తెలిపింది. సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిజ్గంన్స్, అ4ఎఫ్ఐ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలతో పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు నిర్వహించే ప్రతిపాదనలను చర్చించారు. ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఫాలో-అప్ సమావేశం నిర్వహించాలని ప్రతిపాదించారు. జనవరిలో జరిగే దావోస్ లో జరిగే సదస్సులోని చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ఫాలో అప్ సమావేశం ఉపయోగ పడుతుందన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం భాగస్వామ్యంతో ఫాలో అప్ సదస్సు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న అవకాశాలు, పారిశ్రామిక రంగంలో ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు, ప్రభుత్వ విధానాలను ప్రపంచానికి చూపించాలనే ఆలోచనను పంచుకున్నారు. అందుకే హైదరాబాద్‌లో ఫాలో అప్ ఫోరమ్ నిర్వహించాలలని కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం సానుకూలంగా స్పందించింది. వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వచ్చినప్పటికీ.. సమీప భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిజ్గన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది 'సమ్మర్ దావోస్' జరుగుతోందని,సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్, లక్ష్యాలను సీఎం వివరించారు. తెలంగాణ విజన్‌లోని విభిన్న కోణాలు వివిధ కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమిజ్గన్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో తాము భాగస్వామ్యం పంచుకుంటామన్నారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్లో ప్రతిభావంతమైన మానవ వనరులున్నాయని

మిగతా 2లో..






## బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు సిట్ నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం
- నేడు 11 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశం

**హైదరాబాద్,జనవరి 22(వార్త వేదిక సూర్య):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు

మిగతా 2లో..





## 27న బ్యాంక్ ఉద్యోగ సంఘాల సమ్మె

- బ్యాంకుల్లో ఐదురోజుల పని విధానానికి డిమాండ్

**హైదరాబాద్,జనవరి 22(వార్త వేదిక సూర్య):** దేశవ్యాప్తంగా ఈనెల 27న సమ్మె నిర్వహిస్తామని బ్యాంకు ఉద్యోగ సంఘాలు హెచ్చరించాయి. 5 రోజుల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె చేస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రకటించాయి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం

మిగతా 2లో..

## సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేయాలి

- ఆస్ట్రేలియా తరహాలో కట్టడికి యత్నం
- సీఎం రేవంత్‌తో ప్రత్యేకంగా నారా లోకేశ్ భేటీ

**దావోస్,జనవరి22(వార్త వేదిక సూర్య):** ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడం పై అక్కడి ప్రభుత్వం డిసెంబరు నుంచి నిషేధం విధించిందని, ఇలాంటి సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందం దావోస్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే.

మిగతా 2లో..



## నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ

- సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం
- ఇద్దరు సభ్యులతో కూడిన బృందం ఏర్పాటు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశం

**న్యూఢిల్లీ,జనవరి 22(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి కేంద్రం మూడు రోజుల సమయం ఇచ్చింది . మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలోతీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ

మిగతా 2లో..



## సింగరేణిపై కేంద్రానికి ఎలాంటి జోక్యం లేదు

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలే ఆర్థిక విధ్వంసానికి కారణం
- సింగరేణి కార్మికుల సొత్తు కుటుంబాల ఆస్తి కాదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** సింగరేణి సంస్థపై కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ ప్రత్యక్ష ఆజమాయిషీ

మిగతా 2లో..



## వీబీ జీ రామ్ జీకు వ్యతిరేకంగా ఆందోళన

- పార్లమెంట్ వేదికగా పోరాడుతాం: రాహుల్

**న్యూఢిల్లీ,జనవరి 22(వార్త వేదిక సూర్య):** ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ బిల్లు 'వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా పేద ప్రజలంతా ఏకం కావాలని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు. కేంద్రం తెచ్చిన ఉపాధి హామీ

మిగతా 2లో..

## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి..

- బిల్లులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క హామీ

**కొమురం భీం,జనవరి22(వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ది దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు.

మిగతా 2లో..





## తమిళనాడు, కేరళ తరహాలో కర్నాటక గవర్నర్

- ఉభయసభల్లో ప్రసంగించకుండా నిష్క్రమణ
- గవర్నర్ తీరుపై సీఎం సిద్దరామయ్య ఆక్షేపణ
- రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించారని ఆగ్రహం

**బెంగళూరు,జనవరి22(వార్త వేదిక సూర్య):** తమిళనాడు, కేరళ మాదిరిగానే కర్ణాటకలోనూ గవర్నర్ వ్యవహారం వివాదాస్పదం అయ్యింది. కొత్త ఏడాదిలో కర్ణాటకలో తొలి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగ ప్రతులను గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ చదవకుండా పక్కన పెట్టారు.

మిగతా 2లో..

## ధాన్యం దిగుబడితో పాటు.. కొనుగోలులోనూ రికార్డు

- 25 సంవత్సరాలలో ఇదే అత్యధిక రికార్డ్
- తెలంగాణ రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం
- ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంతో 14.20 లక్షల మంది రైతులకు లబ్ది
- బోనస్‌తో కలిపి చెల్లించిన మద్దతు ధర మొత్తం 18,532.98 కోట్ల చెల్లింపు
- వరి కొనుగోలులో అగ్రస్థానంలో నిజామాబాద్,నల్లగొండ జిల్లాలు
- పౌర సరఫరాల, నీటిపారుదల, వ్యవసాయ శాఖల విజయం : మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,జనవరి22(వార్త వేదిక సూర్య):** తెలంగాణా రాష్ట్రం ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చెందిన ధాన్యం దేశచరిత్రలోనే ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక రికార్డ్ అని ఆయన చెప్పారు. 2025-26 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకై పౌర సరఫరా శాఖా రూపొందించిన ప్రణాలికలపై గురువారం రోజున బేగంపేట ఐ.ఏ.ఎస్. ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## వీబీ జీ రామ్ జీకు వ్యతిరేకంగా ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

చట్టాన్ని వెనక్కి తీసుకుని ఎంజీఎన్ఆర్ఈజీఏను పునరుద్ధరించేంత వరకూ తాము పోరాడతామని చెప్పారు. దీనిపై పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లోనూ పోరాటం సాగిస్తామని తెలిపారు. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం ఉద్దేశం, గతంలో తీసుకువచ్చిన 'మూడు నల్ల వ్యవసాయ చట్టాల' ఉద్దేశం ఒకటేనని విమర్శించారు. జవహర్ భవన్‌లో గురువారం నాడు జరిగిన నేషనల్ ఎంజీఎన్ఆర్ఈజీఏ కార్మికుల సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు ఉద్దేశానికే చరమగీతం పాడాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. రాజుల పాలనలా ఇండియాను మార్చాలని బీజేపీ అనుకుంటోందన్నారు. పేద ప్రజలందరికీ పని హక్కును ఎంజీఎన్ఆర్ఈజీఏ కల్పిస్తే, ఆ ఉద్దేశాన్ని దెబ్బతీయడమే బీజేపీ, మోదీ కోరిక అని తప్పుబట్టారు. కొద్దికాలం క్రితం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వాళ్లు తెచ్చారని, అంతా కలిసికట్టుగా ప్రభుత్వంపై పోరాటం జరిపామని, రైతులు దాన్ని అడ్డుకున్నారని గుర్తు చేసారు. దాంతో ఆ నల్ల చట్టాలను కేంద్రం రద్దు చేసిందన్నారు. రైతుల విషయంలో అప్పుడు చేసినట్టే ఇప్పుడు అదే పని కార్మికుల విషయంలోనూ చేస్తున్నారని అన్నారు. కొత్త చట్టంతో బీజేపీ పాలిత రాష్ట్రాలకే పనులు, నిధులను కేంద్రం కేటాయిస్తుందని చెప్పారు. పేద ప్రజల పని హక్కును కేంద్రం హరిస్తూ, ఆధునిక భారత్‌ను విచ్ఛిన్నం చేయాలని కుట్ర జరుపుతోందని రాహుల్ ఆరోపించారు. కేంద్రాన్ని అడ్డుకునేందుకు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతిఒక్కరూ ఐక్యంగా నిలబడినప్పుడే కేంద్రం వెనక్కి తగ్గుతుందన్నారు. ఈ సదస్సులో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి..

(మొదటి పేజీ తరువాయి)

జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంద్భంగా భట్టి మాట్లాడుతూ.. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు. కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటా మని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాడుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు. కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు.. పనులు త్వరలో ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం ఇస్తున్నాం.. 96 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాం. విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట, ప్రజా బాట పట్టారు. మీ సమస్యలు పరిష్కారం చేస్తారు. వారిని కలవండని గ్రామస్తులకు సూచించారు. 108 తరహాలో విద్యుత్ సమస్యల పైన 1912 ను సంప్రదించండి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తారని అన్నారు. మీ ప్రాంత సమస్య లను పరిష్కారం కోసం ఓ అంబులెన్స్ వస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

### తమిళనాడు, కేరళ తరహాలో

## కర్నాటక గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)

'ఈ రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది.. సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా' అంటూ రెండు లైన్లలో తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం సభ నుంచి వెళ్లిపోయారు. ఈ వ్యవహారం గవర్నర్ కార్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం మధ్య విభేదాలకు దారితీసింది. ఈ తీరుపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తంచేసింది. ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్యగా సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలు చేశారు. రెండేళ్లుగా గవర్నర్ థావర్‌చంద్ కాంగ్రెస్ సర్కారు తయారుచేసిన సభా ప్రసంగాలను ఉభయ సభల్లో యథావిధిగా చదివారు. అయితే ఈసారి తన ధోరణిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే అంశాలతో తన ప్రసంగాన్ని సిద్ధంచేసిన తీరును ఆయన ముందుగానే ఆక్షేపించారు. దాంతో గురువారం అసలు ఆయన సభకు వస్తారా లేదా అనే ఉత్కంఠ కనిపించింది. అయితే ఎట్టకేలకు సభకు వచ్చిన ఆయన్ను సీఎం ఆహ్వానించారు. దాంతో ఆ ప్రసంగంపై అభిప్రాయభేదాలు పరిష్కారం అయ్యాయనే అభిప్రాయం కలిగింది. కానీ కొద్దిసేపటికే అలాంటిది ఏమీ లేదని అర్థమైంది. ఆయన కేవలం రెండులైన్లు చదివి సభ నుంచి వెళ్లిపోయారు. క్యాబినెట్ సిద్ధం చేసిన ప్రసంగాన్ని చదవకుండా తాను సిద్ధం చేసుకున్న ప్రసంగాన్ని గవర్నర్ చదివారు. ఆయన రాజ్యాంగబద్ధంగా వ్యవహరించలేదు. దీనిపై మేం నిరసన తెలియజేయ నున్నాం. అలాగే సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశాన్ని పరిశీలిస్తున్నాం అని సిద్ధరామయ్య అన్నారు. కర్ణాటక అసెంబ్లీ సమావేశాల్లో ప్రారంభం రోజే హైడ్రామా నడిచింది. ఉపాధి హామీ పథకానికి సవరణలు వద్దనే తీర్మానంపై కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగాన్ని గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్.. కేవలం రెండు లైన్లు చదివేసి సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక పురోగతి వేగాన్ని రెట్టింపు చేయడానికి కట్టుబడి ఉంది. జై హింద్, జై కర్ణాటక!' అంటూ ప్రసంగాన్ని ముగించారు గవర్నర్. దీంతో గవర్నర్ తీరుపై కాంగ్రెస్ నేతలు భగ్గుమన్నారు. గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'లోక్ భవన్ బీజేపీ కార్యాలయంగా మారిందా అని గవర్నర్‌ను ప్రశ్నించారు. గవర్నర్ గహ్లోత్ అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన తర్వాత.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. 'ప్రతి కొత్త సంవత్సరం గవర్నర్ అసెంబ్లీ ఉమ్మడి సమావేశంలో ప్రసం గించాలి. ఆ ప్రసంగ పత్రాలను క్యాబినెట్ తయారు చేయాలి. ఇది రాజ్యాంగబద్ధమైన అవసరం. నేడు క్యాబినెట్ తయారు చేసిన ప్రసంగాన్ని చదవడానికి బదులుగా గవర్నర్ స్వయంగా రూపొందించుకున్న ప్రసంగాన్ని చదివారు. ఇది భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 176, 163ను ఉల్లంఘనల కిందకు వస్తుంది. రాజ్యాంగం ప్రకారం.. ఆయన తన విధులను సక్రమంగా నిర్వర్తించలేదు. అందువల్ల గవర్నర్ వైఖరికి వ్యతిరేకంగా నిరసన తెలపబోతున్నాం. సుప్రీంకోర్టును ఆశ్రయించాలా వద్దా.. అని పరిశీలిస్తున్నాం' అని సీఎం సిద్ధరామయ్య అన్నారు.

## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

### అక్కడ ఏం జరుగుతుందో మాకనవసరం


### ట్రంప్ వ్యాఖ్యలకు రష్యా అధ్యక్షుడు కౌంటర్

**మాస్కో,జనవరి22(వార్త వేదిక సూర్య):** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ భద్రతకు చైనా, రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చేసిన ఆరోపణలను మాస్కో తిప్పికొట్టింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు జాతీయ భద్రతా మండలి సమావేశంలో పుతిన్ స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'గ్రీన్‌లాండ్‌లో ఏం జరుగుతుందో మాకు అనవసరం. మొదటి నుంచి గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ ఒక చిన్న ప్రాంతంగానే చూసింది. ప్రస్తుతానికి ఈ అంశంపై ఎవరికీ పట్టింపు, ఆసక్తి లేదని నా ఉద్దేశం' పుతిన్ చెప్పారు. ఎవరెన్ని రకాలుగా బెదిరించినా.. ఈ విషయంలో రష్యా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్‌లాండ్ వ్యవహారం అమెరికా, డెన్మార్క్‌లు కలిసి పరిష్కరించుకుంటాయని పుతిన్ చెప్పారు.

# ధాన్యం దిగుబడితో పాటు.. కొనుగోలులోనూ రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవధిలో అనుసరించిన విధానాల ఫలితమే ధాన్యం దిగుబడి, కొనుగోలులోనూ సంచలనాత్మక రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు. పౌరసరఫరాల శాఖ,నీటిపారుదల, వ్యవసాయ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం సాధించామని ఆయన చెప్పారు. స్వాతంత్య్రం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణా రాష్ట్రానికి దక్కిందన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేవని ఆయన తెలిపారు. 2020-21 లో నమోదు అయిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రికార్డ్ ను అధిగమించి తాజాగా జరిగిన ఖరీఫ్ సీజన్ లో71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధర తో పాటు సన్నాలకు మొట్టమొదటి సారిగా తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న బోనస్ తో కలిపి మొత్తం 18,532.98 కోట్ల రూపాయలను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించామన్నారు. ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా రూపొందించిన మేరకు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు కొనుగోలు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు ప్రక్రియ ముగిసిందని ఆయన వివరించారు. అందుకు పౌర సరఫరాల శాఖ సిబ్బంది పని తీరును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




ప్రత్యేకంగా అభినందించారు. అధిక దిగుబడులతో పాటు రికార్డ్ స్థాయిలో కొనుగోలు చెసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి భారత ఆహార సంస్థతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థకు సరఫరా చేయడంతో పాటు తెలంగాణా బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న డిమాండ్ ను పట్టి విదేశాలకు ఎగుమతి చేసేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉన్న ధాన్యాన్ని పండించేందుకుగాను రైతులను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాల ఆవశ్యకతను ఆయన వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ కు బియ్యాన్ని ఎగుమతి చెసేందుకు కుడా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 38,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం కుడా ఒక అరుదైన రికార్డే అని ఆయన చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో సంచలనాత్మక ఫలితాలు సాధించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థలోనూ విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం 3.17 కోట్ల మందికి ఉచితంగా పంపిణీ చేస్తున్నామని,అంటే రాష్ట్ర జనాభాలో 85? లబ్ది పొందుతున్నారని ఆయన వివరించారు.అర్హులైన ప్రతి లబ్దిదారుకు నెలకు ఆరు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామన్నారు. సన్నబియ్యం పంపిణీ మీద 13,650 కోట్లు ఖర్చు పెడుతున్నట్టు ఆయన తెలిపారు.

ప్రజాపంపిణీ వ్యవస్థలో ఉన్న నాణ్యతా లోపాలు గుర్తించడంతో పాటు అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలి పోయే విధానానికి క్లళెం వేసి నాణ్యతా ప్రమాణాలపై కఠిన నిబంధనలు అమలులోకి తెచ్చామన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సీజన్‌కు సీజన్‌కు పెరుగుతున్న నేపద్యంలో అందుకు అనుగుణంగా నిల్వ చేసేందుకు మౌలిక సదుపాయాల ఆధునీకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ధాన్యాన్ని నిల్వచేసే గోదాముల సామర్థ్యం 29 లక్షల మెట్రిక్ టన్నుల వరకు పరిమితము అయ్యిందని,ఈ గోదాములను భారత ఆహార సంస్థ,రాష్ట్ర గోదాముల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ కొనసాగుతుందని అయితే నాణ్యతా లోపాలతో నిల్వ ఉంచిన బియ్యం చేడి పోయి రాష్ట్ర ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు.

ప్రభుత్వం సహకారంతో పాటు ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం తో ధాన్యం నిలువ ఉంచే గోదాములను సైలో పద్దతిలో ఆధునికరించేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు.. ఆధునికీకరణతో తేమ శాతం నియంత్రణలో ఉండడంతో పాటు నష్టానివారణ చర్యలు చేపట్టవచ్చన్నారు. అయితే ప్రారంభంలో ఆధునీకరణకు ఖర్చు ఎక్కువే అయినప్పటికీ నిల్వ చేసిన బియ్యం చెడిపోకుండా ఉంటే అది ప్రయోజనం కలిగిస్తుందన్నారు.

బీహార్ వంటి రాష్ట్రాల నుండి వలస వచ్చే కార్మికులపై తెలంగాణా రాష్ట్రంలో రైస్ మిల్లులు ఆధారపడుతున్నాయని,ఇటీవల ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వలస వచ్చిన కార్మికులు వారి వారి స్వస్థలాలకు వెళ్లిపోవడంతో కొనుగోళ్ల ప్రక్రియకు ఆటంకాలు ఏర్పడ్డాయని ఆయన చెప్పారు. అటు వంటి పరిస్థితి తిరిగి ఉత్పన్నం కాకుండా ఉండేందుకు గాను స్థిరమైన కార్మిక వ్యవస్థ ఏర్పాటు ఆవశ్యకతను ఆయన సూచించారు. అదే విదంగా మిల్లింగ్ రంగం గురుంచి ఆయన ప్రస్తావిస్తూ ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు పాటించిన మిల్లర్లకు సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని తప్పిదాలకు పాల్పడితే మాత్రం చర్యలు కఠినాత్మకంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. రాజకీయ వత్తిళ్లకు లొంగకుండా నిబంధనల అమలులో సిబ్బంది కఠినంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు. అదే సమయంలో డిఫాల్ట్ అయిన మిల్లులకు ధాన్యం కేటాయింపు ప్రసక్తే లేదని ,పౌర సరఫరాల శాఖ రూపొందించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాల్సిందేనన్నారు. పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తి కనుగుణంగా ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్రంలో మిల్లుల పరిశ్రమని ప్రోత్సహించే విదంగా విధివిదానలను త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మరిన్ని నిత్యావసర సరుకుల సరఫరాకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డ్రైయర్లు ,పాడి క్లినర్ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని,అన్ని వేళల ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకు ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు(గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు. ఇదిలావుంటే భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ.47వేల కోట్లు చెల్లించాలి. నిబంధనలకు విరుద్ధంగా సీఎండీని మరో 4 ఏళ్లు అదనంగా కొనసాగించారు. ప్రస్తుతం సింగరేణిలో ఇన్‌ఛార్జి సీఎండీతో కాలం గడుపుతున్నారని కేంద్ర మంత్రి విమర్శించారు.

## సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

దావోస్‌లో బ్లూమ్‌బర్గ్‌తో లోకేశ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్న యువకులు అలాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉండకూడదు. ఎందుకంటే వారు బహిర్గతం చేసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరు. అందువల్ల, బలమైన, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం' అని లోకేశ్ వెల్లడించారు. దావోస్ పర్యటనలోనే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నారా లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రెండు రాష్ట్రాల్లోని విద్యా సంస్కరణలు, ఐటీ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిపై నిర్మాణాత్మక చర్చలు జరిపాం. పరస్పర సహాయ సహకారాలతో దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నా. వేర్వేరు రాష్ట్రాలుగా పెట్టుబడుల కోసం పోటీ పడినా.. కలిసి కట్టుగా దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం అని లోకేశ్ తెలిపారు.

## సింగరేణిపై కేంద్రానికి ఎలాంటి జోక్యం లేదు

(మొదటి పేజీ తరువాయి)

చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా, ఎన్డీయే ప్రభుత్వంలో అయినా కేంద్రం జోక్యం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషించిందని తెలిపారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

సింగరేణి ఎనిమిది జిల్లాల్లో విస్తరించి, నూరముప్పై ఆరు సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సంస్థగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత లాభాల్లో ఉన్న సంస్థ క్రమంగా నష్టాల బాట పట్టిందని విమర్శించారు. సింగరేణిలో రాష్ట్రానికి యాభై ఒకటి శాతం, కేంద్రానికి నలభై తొమ్మిది శాతం వాటా ఉన్నప్పటికీ, పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగుతోందని తెలిపారు. బోర్డు నిర్ణయాలన్నీ రాష్ట్ర ప్రభుత్వ ఆధిపత్యంలోనే జరుగుతున్నాయని, కేంద్రానికి రోజువారీ టెండర్ల వివరాలు కూడా తెలియజేయడం లేదని చెప్పారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం సింగరేణిపై పూర్తిగా పెత్తనం చెలాయించిందని ఆరోపించారు. టెండర్లు, కాంట్రాక్టులు అన్నీ రాజకీయ జోక్యంతో జరిగాయని, దీనివల్ల సంస్థ ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. సీఎస్ఆర్ నిధులను ఎమ్మెల్యే కార్యాలయాలు, వ్యక్తిగత అవసరాలకు మళ్లించారని, ఫలితంగా సింగరేణి అప్పులు భారీగా పెరిగాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు ముప్పై రెండు వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. గత పన్నెండు సంవత్సరాల్లో సుమారు నలభై ఏడు వేల కోట్ల రూపాయలను కార్మికులకు బకాయిగా ఉంచారని, ఇది కార్మికుల రక్తం చెమటల ఫలమని అన్నారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాల్సిన డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నిధులు కూడా జిల్లాలకు అందలేదని విమర్శించారు. నూతన సాంకేతికత ప్రవేశపెట్టలేక పాత యంత్రాలతోనే పని చేయాల్సి వస్తోందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

నైని, తాడిచెర్ల కోల్ బ్లాకుల విషయంలో కూడా సింగరేణిని పక్కన పెట్టి ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కోల్ బ్లాకుల కేటాయింపులు పారదర్శక వేలం ద్వారానే జరుగుతున్నాయని, రెండువేల పదిహేనవ సంవత్సరం నుంచి ఒక్క తప్పిదం కూడా జరగలేదన్నారు. మోదీ నాయకత్వంలో దేశంలో బొగ్గు ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, విద్యుత్ కొరత లేని భారతదేశం రూపుదిద్దుకుంటోందని తెలిపారు. సింగరేణి ఏ కుటుంబానికి చెందిన ఆస్తి కాదని, ఇది కార్మికుల సొత్తు అని కేంద్రమంత్రి హెచ్చరించారు. కార్మికుల జీవితాలతో ఆటలాడితే చరిత్ర క్షమించదని అన్నారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని, కేంద్ర ప్రభుత్వం సంస్థ భవిష్యత్తు, కార్మికుల సంక్షేమం కోసం పూర్తిగా కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

### బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు

## సిట్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్పీసీ 160 కింద నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను సిట్ అధికారులు అందజేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది.

ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమితో సీఎం రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయపడ్డారు.

అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్కిల్ డెవెలప్మెంట్, స్పోర్ట్స్‌కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బయోఏషియా 2024లో ప్రారంభించిన తెలంగాణ సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ పురోగతిపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాలకు సంబంధించి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ భారత్లో ప్రారంభించిన తొలి థీమాటిక్ సెంటర్ అదేనని గుర్తు చేశారు. ఆదర్శవంతమైన మోడల్గా గుర్తింపు సాధించిందన్నారు. పరిశ్రమల అభివృద్ధి ప్రణాళికలో ఉత్తమ పద్ధతులపై అ4ఎఫ్ఆ చేస్తున్న పరిశోధనల సమాచారాన్ని తెలంగాణ ప్రభుత్వంతో పంచుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మూడు జోన్ల నమూనాను విశ్లేషించారు. ఆర్థిక అభివృద్ధి వ్యూహంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీ ఏర్పాటును వివరించారు. ఇది నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుగా, దేశంలో సుస్థిర అభివృద్ధికి రోల్ మోడల్ సిటీగా నిలుస్తుందన్నారు.




సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఏరోస్పేస్, డిఫెన్స్, బయో-డిజైన్, సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్కు ఉన్న అనుకూలతలను వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు.

## కాలిబాట నుండి కార్ల వరకు

(మొదటి పేజీ తరువాయి)

నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క అన్నారు. గతంలో కాలినడక నుండి కార్ల మీద వచ్చిన భక్తులు నేడు ఎడ్ల బండ్లను వదిలి హెలికాప్టర్ పై రావడానికి సిద్ధమవుతున్నారని అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో తంబి సంస్థవారు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అమ్మవార్లను సత్వరమే దర్శనం చేసుకోవడానికి సమయం వృధా కాకుండా హెలికాప్టర్ సేవలను రాష్ట్ర పర్యాటక శాఖ చేపట్టిందని, హనుమకొండ జిల్లా కేంద్రం నుండి మేడారం వరకు తిరిగి మేడారం నుండి హనుమకొండ కు వెళ్లేందుకు అతి తక్కువ ధరలలో ఒక్కొక్కరికి 31 వేల రూపాయల టికెట్ నిర్ణయించిందని, అంతేకాకుండా మేడారం పరిసర ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా పర్యటించడానికి 4 వేల 8 వందల రూపాయల టికెట్ ను ఖరారు చేశారని వివరించారు. గతంలో మహా జాతర సందర్భంగా అప్పటి పాలకులు నామమాత్రంగా నిధులు కేటాయించగా నేడు రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం గద్దెల పునరుద్ధరణ పనులతో పాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం 2 వందల 51 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. నేటి నుండి ఈ నెల 31 వరకు వీరి సేవలు కొనసాగుతాయని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా సేవలందిస్తున్న థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ సర్వీస్ నిర్వహిస్తుంది.

## 27న బ్యాంక్ ఉద్యోగ సంఘాల సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

కన్వీనర్ ఆంజనేయ ప్రసాద్ మాట్లాడారు. రిజర్వ్ బ్యాంక్ ఇండియా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల్ఐసీ), జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్(జిఐసి) వంటి సంస్థలలో కొనసాగుతున్న విధంగా తమకు 5 రోజులను అమలు చేయాలని గత 15 ఏళ్లుగా పోరాడుతున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ప్రతి రోజు 42 నిమిషాలు అధికంగా పనిచేస్తామని చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు అసహనం వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ సెక్టాంలో పనిచేస్తున్న వారు సామాజిక జీవితానికి దూరం అవుతున్నందున ఈ విధానాన్ని అమలు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఐదు రోజుల పని దినాలను తప్పనిసరిగా అమలు చేయాలని గత ఏడాది మార్చి 24, 25 తేదీలలో రెండు రోజుల సమ్మెకు పిలుపునివ్వడంతో అమలు చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆంజనేయ ప్రసాద్ గుర్తు చేశారు. 9 నెలలుగా ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. ఖాతాదారులు సైతం తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించుకునేందుకు జరుగుతున్న సమ్మెకు మద్దతు పలకాలని ఆంజనేయ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.2024 మార్చిలో వేతన సవరణ సెటిల్‌మెంట్ సమయంలో మిగతా రెండు శనివారాలు కూడా సెలవు ఇచ్చేందుకు ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ (ఐబీఏ), యూఎఫ్‌బీయూ మధ్య అంగీకారం కుదిరింది. తాజాగా ప్రకటించిన ఈ సమ్మె కార్యరూపం దాలిస్తే.. ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలపై వరుసగా మూడు రోజుల పాటు ప్రభావం పడనుంది. జనవరి 25, 26 తేదీల్లో బ్యాంకులకు సెలవులు. ప్రస్తుతం బ్యాంకు ఉద్యోగులు ఆదివారాలతో పాటు రెండవ, నాలుగో శనివారాలు సెలవు పొందుతున్నారు.







## గందమల్ల విద్యార్థులు చేసిన ఆరోపణలపై వివరాలు సేకరించిన సామాజిక కార్యకర్తలు

**భువనగిరి, జనవరి 22 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గందమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాలుగు రోజుల క్రితం 1098 నెంబర్ కు ఫోన్ చేసి, చేసిన ఫిర్యాదులపై బాలల హక్కుల పరిరక్షణ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్, నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ ఇంతియాజ్ లు గురువారం గ్రామానికి వెళ్ళి పాఠశాల లో వివరాలు సేకరించారు. ప్రధానోపాధ్యాయురాలు మరియు పాఠశాల ఉపాధ్యాయులతో వేరు వేరుగా కలిసి మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికార్లకు వ్రాత పూర్వకంగా అందజేసి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరుతామని వారు తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**మోటకొండూరు, జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
మూటకొండూర్ మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఉప సర్పంచ్ మంచాల వెంకన్న నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక సర్పంచ్ బుడిగే బాల రాజు గౌడ్



ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నూనెముంతల సంతోష్, సీనియర్ నాయకులు గుర్రాల రామకృష్ణ, వార్డు సభ్యులు దేవరాజు మల్లమ్మ, నాయకులు కొమ్మగాని బిక్షపతి, గుర్రాల వెంకన్న, నీల పెద్ది రాజు, పంతుల రాజు, శనిగరం రఘుపతి, ఆడెపు శ్రీరాములు, చిట్టిగల్ల ఉప్పలయ్య మరియు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**- ఏ.డి.ఈ. బాలు.నాయక్**


**మోత్కూరు,జనవరి 22 (వార్త వేదిక సూర్య):**
మండల పరిధిలో విద్యుత్ సమస్యలు ఎక్కడున్నా తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఏ.డి.ఈ.బాలు నాయక్



తెలిపారు.గురువారం మండలంలోని ముశిపట్ల గ్రామంలో ప్రజాబాటలో భాగంగా గ్రామమంతా ఏ డీ.ఈ 8 కరెంట్ పోల్ లైన్లు, 2 లూజ్ పోల్స్, 2 డ్యామేజ్ పోల్స్ గుర్తించినట్లు చెప్పారు. ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ. ప్రభాకర్ రెడ్డి, లైన్ మెన్లు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ క్యాలెండర్ డైరీలను సి.ఐ., ఎస్ఐలకు అందజేత

**మోత్కూరు, జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ మోత్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ డైరీలను గురువారం నాడు స్థానిక సి.ఐ. సి.వెంకటేశ్వర్లు, ఎస్సై కొంపల్లి సతీష్ లకు



అందజేసినట్లు ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సూరోజు భాస్కరాచారి, అవిశెట్టి అవిలిమల్లు, తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వయో వృద్ధుల హక్కుల పరిరక్షణ కోసం తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్లు మోత్కూరు బ్రహ్మచారి తోగిటి మనోహరా చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన పాలకవర్గం

**మహేశ్వరం, జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామపంచాయతీలో గురువారం రోజున గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ సందర్భంగా సర్పంచ్ దేవి తావుర్య నాయక్. అలాగే ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు సర్పంచ్. ఉప సర్పంచ్ స్కూల్ యజమాన్యంతో మాట్లాడుతూ విద్యార్థులకు మంచి నాణ్యమైన ఆహారంతోపాటు మంచి విద్యను అందించాలని స్కూల్ సమస్యలు ఏమైనా ఉంటే మాకు తెలియజేయాలని మా దృష్టికి వచ్చిన సమస్యలు మేము అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థులు రేపటి తరంలో ఉన్నతమైన ఉద్యోగాలు చేయాలని స్కూల్ విషయంలో ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని స్కూల్ యాజమాన్యానికి తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల చదువు పట్ల మంచి శ్రద్ధ వహించాలని ఎ ఒక్క విద్యార్థి చదువు పట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించరాదని నిర్లక్ష్యం వహించరాదని అలాగే రామచంద్ర గుడా



గ్రామాన్ని మంచి విద్యావంతుల గ్రామంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి తావుర్య నాయక్. ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్. సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్. వార్డ్ మెంబర్స్ కమ్లి సేవియా నాయక్. సబితా రవికుమార్.



సుజాత భాస్కర్ నాయక్. వాలి గోపాల్ నాయక్ . కాట్రావత్ రమేష్ నాయక్. స్కూల్ ప్రధానోపాధ్యాయులు స్కూల్ యజమాన్యం. అంగన్వాడీ టీచర్స్. తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**- బిజెపి ఎన్నికల ఇంచార్జి సమంత**

**మోత్కూరు, జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డులల్లో పోటీ చేసి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని బాజపా రాష్ట్ర నాయకురాలు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి డాక్టర్ జి సమంత కార్యకర్తలకు పిలుపునిచ్చారు గురువారంనాడు స్థానిక వై జే.పంక్షన్ హాల్ లో భాజపా విస్తృతస్థాయి సమావేశం ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు చాడ మంజులారెడ్డి అధ్యక్షత జరిగింది.. ఈ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి వార్డులో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర పథకాలను ప్రజలల్లోకి తీసుకువెళ్లి ఓట్లు అడగాలని పార్టీ నేతలకు సూచించారు. మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సాధ్యమని పేర్కొన్నారు. అభ్యర్థులు ప్రణాళిక బద్ధంగా నిర్ణయాలు తీసుకొని ప్రతి ఇంటిని కనీసం ఆరుసార్లు కలిసి తమ ఓటును అభ్యర్థించాలని కార్యకర్తలకు కోరారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన బెల్లంకొండఆంజనేయులు, దొంతరబోయిన సత్యనారాయణ



ఆధ్వర్యంలో సుమారు 30 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య మున్సిపల్ ఎన్నికల ప్రబారి దండు శ్రీనివాసరెడ్డి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య మోత్కూరు ఎన్నికల కన్వీనర్ కొనతం నాగార్జున రెడ్డి కో కన్వీనర్లు గౌరు శ్రీనివాస్ ,పోచం సోమయ్య జిల్లా ,నాయకులు ఎడ్ల రాము ఏనుగు జితేందర్ రెడ్డి మండల అధ్యక్ష, కార్యదర్శులు గుదే మధుసూదన్ యాదవ్ అన్నెపు సత్యనారాయణ,



జినుకల దశరథ , ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్ స్థానిక నాయకులు తీగల శ్రీధర్ గౌడ్ , బీసు మధు, మహిళ నాయకురాలు మరాఠి విజయ లక్ష్మి ,వనం రేణుక , ఏశపోయిన రమణ, పురుగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషి చేస్తే మున్సిపల్ ఛైర్మెన్ పీఠం బి.ఆర్.ఎస్‌దే.

**- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**

**మోత్కూరు,జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేస్తే మోత్కూరు మున్సిపల్ ఛైర్మెన్ పీఠం బి.ఆర్. ఎస్.దేనని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ అన్నారు.గురువారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన బి.ఆర్.ఎస్. మున్సిపల్ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 2023 ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు 420 హామీలతో పాటు 6 గ్యారెంటీ కార్డులో. 13 హామీలు ఇచ్చారని అందులో ఓకే ఒక్క పథకాన్ని ఉచిత బస్సును అమలు చేశారని మిగతా వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమైందని ఆరోపించారు. రైతు బంధు, గొర్రెల పంపిణీ, కళ్యాణ లక్ష్మి పథకానికి నగదు పాటు తులం బంగారం, 18 నిండిన ఏళ్ల విద్యార్థులకు స్కూటీలను ఇస్తామని హామీలు జాడ పత్తా లేదన్నారు. బి.ఆర్.ఎస్. పదేళ్ల ప్రభుత్వ హాయంలో కేసీఆర్ ఏటువంటి లోటు పాటు లేకుండా ఎమ్మెల్యేలు, మంత్రుల సమన్వయంతో చక్కటి పరిపాలన అందించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలలో అభివృద్ధి విషయాలు కాకుండా రాజకీయ పార్టీల.గురించి మాట్లాడుతున్నారని..అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన కేసీఆర్ తోలు తీస్తానని పేర్కొనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పాలమూరుబిరంగారెడ్డి కృష్ణా జలాలకు అన్యాయం జరిగితే కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అసభ్య పదజాలంతో ఎదురు దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నేటికీ ఒక్కనాడు కూడా జై తెలంగాణ పేరెత్తనోడు ఆయన ముఖ్య



మంత్రినా ప్రశ్నించారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని దాచుకో...దోచుకో.. అన్నట్లుగానే రాష్ట్ర సంపదను మూటగట్టుకొని డిల్లీ కి మూటలు పంపిస్తున్నారని అన్నారు. ఈ రెండేళ్లకు ఒక్క పథకం కూడా ప్రజలకు అందలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా 10 ఏళుగా రోడ్లు, విద్య, వైద్యంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. ఇటీవల మున్సిపల్ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు చెందిన 650 ఇళ్లలను నిషేధ జాబితా (బ్లాక్ లిస్ట్) పెట్టారని ఈ అంశంపై ప్రజలలో బలం తీసు కెళితే ఈ మున్సిపల్ తన అంచన ప్రకారం 5 సీట్లు ప్రక్కా వస్తాయని, బి.ఆర్.ఎస్. కలిసికట్టుగా పనిచేస్తే మరో 2,3 సీట్లు వస్తాయని తద్వారా మున్సిపల్ పీఠం బి.ఆర్ ఎస్. కే దక్కుతుందన్నారు. ఈ సమావేశానికి బి.ఆర్.ఎస్. పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి , మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహ్మా రెడ్డి, బి.ఆర్ ఎస్. మోత్కూరు, అడ్డగూడూరు మండల అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘారెడ్డి ,చిప్పలపల్లి మహేందర్ నాథ్, కొనతం యాకుబ్ రెడ్డి, రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు కొండ సోమల్లు, జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, అయోధ్య , బయ్యని పిచ్చయ్య, కోక బిక్షం గజ్జి మల్లేశం, మంచే గోవర్ధన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీపై రిలే నిరాహార దీక్షలు

**వలిగొండ, జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
వలిగొండ మండల కేంద్రంలో గురువారం పద్మశాలి సంఘం మరియు మార్కండేయ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి చేనేత కార్మికులు పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు చేనేత నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఎన్నికల నేపథ్యంలో రుణమాఫీ వెంటనే మాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు రుణమాఫీ చేయలేదని వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నేతన్న పొదుపు, నేతన్న భరోస పథకానికి నిధులతో పాటు చేనేత కార్మికులకు వర్క్ షెడ్లకు స్థలాలు,నేతన్న అభివృద్ధి కొరకు ప్రభుత్వం నూతన పథకాలను ఏర్పాటు చేసి చేనేతకు బాసత గా నిలవాలని కోరారు. ప్రభుత్వం స్పందించిన ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ,పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సాయినియాదగిరి, చేనేత



కార్మిక సంఘం అధ్యక్షులు జెల్ల నరేందర్ (నందు),నామాల జగన్మోహన్, ఎలగందుల లెనిన్, పెండెం విగ్నేష్, వంగరి రమేష్, మిరియాల వెంకటేశం,రాపోలు శ్రీనివాస్, గంజి బాల నరసింహ,ఎక్కలదేవి శ్రీనివాస్,జెల్లనరహరి, రచ్చ సంతోష్, గర్దాసు



మనోహర్, ఐటి పాముల మినయ్య, గుంటి రవీందర్, పారుపల్లి నరసింహ, బోడ కుమార్, మహేశ్వరం చంద్రమౌళి, చిందం యాదగిరి, పసునూరి ప్రభాకర్, బోడ ఈశ్వర్, కర్నాటి వెంకటేశం, చిందం సత్యనారాయణ, సుంకి విక్రమ్, గుంటి రమేష్,కూరపాటి నవీన్, మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**మాటూరి బాలరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.**

**మోత్కూరు, జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
ప్రతినిత్యం ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పోరాడుతున్న సిపిఎం పార్టీ బలపర్చిన అభ్యర్థులను రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ కోరారు. గురువారం నాడు మోత్కూరు సిపిఎం పట్టణ కమిటీ సమావేశం కూరెళ్ళ నర్సింహ్మా అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా బాలరాజు గౌడ్ మాట్లాడుతూ

జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీలలో పరిపాలన అస్తవస్తంగా ఉందని మున్సిపాలిటీలకు స్వంత భవనాలు, చెత్త డంపింగ్ యార్డులు లాంటి కనీస వసతులు లేకుండా మున్సిపాలిటీలు ప్రజలకు ఎలా సేవలు అందిస్తాయని ప్రశ్నించారు..తమ సొంత ప్రయోజనాల కోసం ఎన్నికలప్పుడు డబ్బు, మద్యం, కులం అనే సంకుచిత మనసుతో రాణించాలని చూసే నాయకులకు ఓటుతో




గుణపాఠం చెప్పాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ అన్ని మున్సిపాలిటీలలో తమకు ప్రాతినిధ్యం వహించే విధంగా పోటీ చేస్తుందని కమ్యూనిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాది రెడ్డి, భవన కార్మిక సంఘం జిల్లా నాయకులు కూరేళ్ళ నర్సింహ్మా, కూరపాటి రాములు, గుండు లక్ష్మి, మల్లెబోయిన అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏకపక్షంగా రోడ్డు విస్తరణ చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**మోత్కూరు, జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అంగడి బజార్ లో నిర్మిస్తున్న రోడ్డు ఇరువైపులా సమాన కొలతలు చేసి వేయకుండా కాంట్రాక్టర్ ఒకవైపునుండే ఏకపక్షంగా వేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు ఈ మేరకు అంగడి బజార్ కాలనీవాసులు పోచం ప్రవీణ్ కుమార్, గాదెనబోయిన నాగరాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత బస్టాండ్ నుండి అంగడి బజార్ లోని ప్రాథమిక పాఠశాల వరకు నూతనంగా రోడ్డు విస్తరణ చేపట్టి సిసి రోడ్డు మధ్య నుండి కాకుండా కేవలం ఒకవైపు నుండి మాత్రమే ఏకపక్షంగా రోడ్డు విస్తరణ చేస్తున్నారని తెలిపారు. ఏకపక్షంగా రోడ్డు వేయడం వల్ల రోడ్డుకు ఉత్తరం వైపు ఉన్న ఇండ్ల ముందు ఖాళీ స్థలం లేకుండా పోతుందని, దక్షిణం వైపు ఉన్న ఇండ్ల ముందు ఎక్కువ ఖాళీ స్థలం ఏర్పడుతుందన్నారు. కాంట్రాక్టర్ ఒకవైపు రోడ్డును వదిలేసి డ్రైనేజీ ఉన్న వైపే ఏకపక్షంగా రోడ్డు వేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు భవిష్యత్ లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు.

ఏకపక్షంగా రోడ్డు వేయడం వల్ల ఈ కాలనీలోనే అంగడి వ్యాపారులు సైతం ఇబ్బంది పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో నుండి మార్కింగ్ చేసి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగడి బజార్ కాలనీవాసులు బి. యాకయ్య, అవిశెట్టి బలరాం, దోర్నాల అశోక్ ,మోత్కూరు ప్రసాద్, అనిల్, అవిశెట్టి కిరణ్, సాయికుమార్, బి.ఎస్ రెడ్డి, పద్మావతి , యాదగిరి, శ్రీనివాస్, జగన్, ఇందిర, అవిశెట్టి నాగరాజు ,గుండు ప్రసాద్, శంభు లింగం, కప్పే యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.







# వాహనదారులు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**- సీఐ సీతారాం**

**డ్రంక్ అండ్ డ్రైవ్. ట్రాఫిక్ రూల్స్ త్రిబుల్ రైడింగ్‌పై అవగాహన కార్యక్రమం**

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని రోడ్డు సురక్ష అభియాన్ రహదారి భద్రత అభియాన్ 2026 లో భాగంగా సీతారాం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కందుకూరు పి ఎస్. వెంకటేశ్వరరావు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మహేశ్వరం ఆధ్వర్యంలో కందుకూర్ ఎక్స్ రోడ్ వద్ద ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంనిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, శిక్షలు చట్టపరమైన చర్యలపై ప్రజలకు వివరించారు.

మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే జరిమానాలు, జైలు శిక్షలు, సామాజిక సేవ విధించే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడపడం, తప్పు రాంగ్ రూట్ లో వెళ్లడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, అధిక వేగంతో వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి చర్యల వల్ల జరిగే తీవ్రపరిణామాలను ప్రజలకు వివరించారు. ఇలాంటి తప్పిదాలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడం, జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, హత్యకు సమానంకాని కుల్పబుల్ హోమిసైడ్ కేసుగా నమోదు చేసి చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారు ప్రభుత్వ ఉద్యోగులైతే, కోర్టు శిక్ష పడిన సందర్భంలో విధుల నుండి సస్పెండ్ చేయబడతారని స్పష్టం చేశారు. అదేవిధంగా సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ క్రమశిక్షణ పాటించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.




కార్యక్రమంలో విజువల్ ఎయిడ్స్, పోస్టర్లు సాధ్యమైన చోట్ల ప్రత్యక్ష ప్రదర్శనలు ద్వారా ప్రజలకు సందేశం చేరవేశారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలు కాపాడుకోవచ్చని సీతారాం ఇన్స్పెక్టర్ కందుకూర్ ఎక్స్ రోడ్ వద్ద ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రోగ్రాంలో భాగంగా సరికొండ పాండు కందుకూర్ సర్పంచ్. ప్రజ ప్రతిధులు అందరూ పాల్గొన్నారు.

# రామచంద్రగూడ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా అభివృద్ధి చేస్తా..

**రామచంద్రగూడ సర్పంచ్ దేవి నాయక్**

**గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేస్తా ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్**

**మహేశ్వరం, జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామపంచాయతీలో బుధవారం గ్రామ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి తవూర్య నాయక్. ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలో ఉన్నటువంటి అలాగే చెరువు కట్టమీద ఉన్న చిన్న చిన్న పిచ్చి మొక్కలు తొలగించి. అలాగే గ్రామంలో డ్రైనేజ్ మరమ్మతులు నిర్వహించారు.

గ్రామ పరిశుభ్రత గురించి గ్రామస్తులకు తెలియజేశారు ప్రతి ఒక్కరు చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరుచేసి గ్రామపంచాయతీ వాహనంలోనే వేయాలని మనం గ్రామంలో పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని గ్రామంలో వీధిలైట్లు వాటర్ ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నా దృష్టికి వచ్చిన సమస్యలను వెంబడే పరిష్కరిస్తామని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని తెలియజేశారు.




ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి నాయక్ నాయక్. ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్. సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్. వార్డ్ మెంబర్స్ కమ్లి సేవియా నాయక్. సబితా రవికుమార్. సుజాత భాస్కర్ నాయక్. వాలి గోపాల్ నాయక్. సీనియర్ నాయకులు కృష్ణ నాయక్. మాజీ ఎంపిటిసి వెంకటేష్ గౌడ్. అశోక్ గౌడ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు కార్లు ఢీ: ఒకరికి గాయాలు...

**మోత్కూరు,జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని అనాజీపురం గ్రామంలోని వలిగొండబి తొర్రూరు ప్రధాన రహదారి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు ఢీ కొని ఓ మహిళ గాయపడ్డారు. హైదరాబాద్ మీరపేట్‌కు చెందిన ఇన్నోవా కారు (TG09C0512) తొర్రూరు వైపు వెళుతుండగా, పొడిచేడు నుండి మోత్కూరు వైపు వస్తున్న షిఫ్ట్ కారును (TS07FR3156)) అనాజిపురం వద్ద రెండు వాహనాలు ఒకదానికి ఒకటి ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. రెండు వాహనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో పొడిచేడు గ్రామానికి చెందిన టి.సంతోష్ కుమారికి స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు ఆమెను మోత్కూరు ఓ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రధాన రహదారిపై ఇటీవల కొత్త రోడ్డు వేసినప్పటికీ ఏలాంటి ప్రమాద సూచికలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడం ప్రమాదాలు జరిగేందుకు కారణమవుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు.

ప్రధానంగా అనాజీపురం చౌరస్తాలో రహదారి ముందు ఉన్నదని హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు వేగం తగ్గించే పరిస్థితి లేకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో పలు ప్రమాదాలు జరిగినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.






# లాభాల బాటలో నడుస్తున్నా కలబంద సాగుపై రైతులకు విస్తృత ప్రచారం చేస్తాం..

**- శాస్త్రవేత్తలు నరేష్, కిరణ్, నరేష్**

**మోత్కూరు,జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని పాటిమట్ల గ్రామంలో రైతు తేలుకుంట్ల రామ్మూర్తి 9 ఎకరాలలో సాగుచేసిన అలోవేరా (కలబంద) సాగును గురువారం నాడు గడ్డిపెల్లి కృషి విజ్ఞాన కేంద్రం (జి.కె వి కె) సీనియర్ సైంటిస్ట్ డి నరేష్, హార్టికల్చర్ సైంటిస్ట్ సి.హెచ్. నరేష్,సాయిల్ సైన్స్ ప్రతినిధి ఏ కిరణ్ పరిశీలించారు. తొమ్మిదేళ్లుగా అలోవెరా సాగు చేసి కాస్మోటిక్ కూల్ డ్రింక్ పరిశ్రమలకు సరఫరా చేస్తూ లాభాలు గడిస్తున్న తీరుపై వ్యవసాయ క్షేత్రాన్ని నిర్వహించే మదూరి రాజి రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అలోవెరా నుంచి గుజ్జును వేరు చేసే విధానాన్ని దానిని వివిధ కంపెనీలకు అమ్ముతున్న విధానాన్ని, గుజ్జు నుంచి వృధాగా మిగిలిపోయే దానిని ఎరువుగా మార్చి మళ్లీ



వ్యవసాయంలో వినియోగించడాన్ని తెలుసుకున్నారు. పూర్తిగా సేంద్రియ పద్ధతిలోనే సాగు చేస్తున్నట్లు రాజిరెడ్డి శాస్త్రవేత్తలకు వివరించారు. అలోవెరా పది ,పదిహేను ఎకరాల్లో సాగు చేయడం వల్ల లాభాలు వస్తాయని నేడు కాస్మోటిక్స్, కూల్ డ్రింక్, జ్యూస్ కంపెనీలు అలోవెరాను కొనుగోలు చేస్తున్నందున మంచి లాభాలు గడించే అవకాశం ఉందని వివరించారు. రాజిరెడ్డి అనుభవాల ద్వారా రైతులకు అవగాహన కల్పించి అలోవెరా సాగును విస్తృతం చేస్తామని శాస్త్రవేత్తలు తెలిపారు. అలోవెరా గుజ్జును తీసే విధానాన్ని,నీరు యాజమాన్య పద్ధతులు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. కేవలం వ్యవసాయం మీద ఆధారపడకుండా రైతులు రాంమ్మూర్తి, రాజిరెడ్డి మంచి నూతన ఆలోచన విధానాన్ని ఎంచుకున్న తీరుపై ఆయా రైతులను శాస్త్రవేత్తలు అభినందించారు.






# సిపిఎం నుండి బిజెపిలో చేరిక

**మోత్కూరు, జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన సిపిఎం పట్టణ సీనియర్ నాయకులు మెతుకు అంజయ్య రాష్ట్ర బిజెపి నాయకురాలు డాక్టర్ సమత రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య సమక్షంలో గురువారంనాడు బాజపాలో చేరారు. ఈ సందర్భంగా వారు అంజయ్యకు భాజపా కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మెతుకు అంజయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు అవినీతిరహిత పాలనకు ప్రపంచ దేశాలల్లో భారతదేశాన్ని అగ్రరాజ్యంగా నిలిపినందుకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరానని పేర్కొన్నారు.

# మొయినాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ కే చంద్రారెడ్డి తనిఖీలు

**మొయినాబాద్ మున్సిపాలిటీ 22 (వార్తా వేదిక సూర్య):**
జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి గురువారం మొయినాబాద్ తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మొయినాబాద్ మండలానికి సంబంధించిన భూభారతి పెండెన్సీ క్లియర్ చేయమని,




మీసేవ. ఎస్ ఎల్ ఏ .గడువు దాటిన పెండింగ్ కేసులు, ఎఫ్ లైన్ పిటిషన్లు క్లియర్ చేయాలని తెలిపారు. ప్రభుత్వ భూములను రక్షించాలని, ప్రజల అవసరాలను తీర్చడానికి సిబ్బంది అందుబాటులో ఉండాలని, సిబ్బందికి కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో జీపీఎస్‌లు చాలా తీవ్రంగా వ్యవహరించాలని, పెండెన్సీ లేకుండా క్లియర్ చేయాలని తహసిల్దారుకు సూచించారు.

# స్నేహితునికి అండగా నిలిచిన బాల్య స్నేహితులు

**మోత్కూరు: జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు పట్టణానికి చెందిన నిలిగొండ. పక్కిరు ఇటీవల ఆకాల మృతిచెందారు. పక్కిరు కుమారుడైన సైదులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. తండ్రిని కోల్పోయి శోకసముద్రంలో ఉన్న సైదులు కుటుంబాన్ని గురువారం దశదిన కర్మ సందర్భంగా తమ 2005బిబి06 పదవ తరగతి బాల్య



స్నేహితులు ఆ కుటుంబాన్ని పరామర్శించి, 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు కూరెళ్ళ రాజశేఖర్, బీసు వెంకటేష్, ఎడ్ల యాకు, కొత్తపల్లి రాజు, బుర్ర మధు, గుంటి ఉపేందర్, మల్లెపాక నరేష్, గుమ్మడేల్లి పరుశరాములు, అన్నపురెడ్డి క్రాంతి కుమార్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సంసద్ క్రీడలలో ద్వితీయ స్థానంలో గెలుపొందిన దత్తప్పగూడెం క్రీడాకారులు

**మోత్కూరు: జనవరి 22(వార్తావేదిక సూర్య):**
ప్రధానమంత్రి సంసద్ క్రిడ మహోత్సవాలు తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో గత రెండురోజులుగా నిర్వహించిన కబడ్డీ క్రీడ భాగంలో మోత్కూరు మండలం



దత్తప్ప గూడెం క్రీడాకారులు బోడిగ రాజు గౌడ్ , వంగూరి శ్రీకాంత్ కొండాపురం సతీష్ టీం సభ్యులు ద్వితీయ బహుమతిగా, 25వేల రూపాయలు నగదు ట్రోపి అందుకున్నట్లు గురువారం ఒక ప్రకటనలో క్రీడాకారులు తెలిపారు.






## సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వెంకటేశ్వర్లు

**హైదరాబాద్ జనవరి 22(వార్త వేదిక సూర్య):**
సైబరాబాద్ నూతన పోలీస్ కమిషనర్ ఎం. రమేశ్‌ను గురువారం నాడు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సంక్షేమ సమితి మీడియా సెల్ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ బి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ను అందించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేసిన బి. వెంకటేశ్వర్లు, ప్రస్తుతం సీనియర్ రిపోర్టర్‌గా, కూకట్ పల్లి జోన్ ఇంచార్జిగా వార్తా రంగంలో సేవలందించడం అభినందనీయమని అన్నారు. .. ప్రజలు?పోలీసుల మధ్య సమన్వయం మరింత బలపడాలని ఆకాంక్షించారు.

## శానిటేషన్ అధికారులతో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల సమావేశం

**సికింద్రాబాద్ జనవరి 22(వార్త వేదిక సూర్య):**
కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల గురువారం శానిటేషన్ అధికారులతో కలిసి సీతాఫలమండి మల్టీ పర్పస్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో డివిజన్ పరిధిలోని శానిటేషన్ నిర్వహణ, పారిశుధ్య పనుల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ సామల హేమ గారు మాట్లాడుతూ, నగర పరిశుభ్రత ప్రజారోగ్యానికి పునాది అని పేర్కొన్నారు. ఇంటింటి చెత్త సేకరణ




ప్రతిరోజూ తప్పనిసరిగా జరగాలని, రోడ్లు శుభ్రంగా ఉండేలా క్రమం తప్పకుండా శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా చెత్త నిల్వలు, నీటి నిల్వలు ఏర్పడితే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిఈఈ గంగమణి, ఎఈఈ వినయ్ కుమార్, ఎస్.ఎఫ్.ఏ తదితరులు పాల్గొన్నారు

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**మహమూద్ మక్బూల్ జానీ - రూహి**

**సికింద్రాబాద్ జనవరి 22(వార్త వేదిక సూర్య):**
ఈ రోజు మా వివాహ వార్షికోత్సవ సందర్భంగా మాకు కాల్స్, మెసేజెస్, వాట్స్ యాప్ విషెష్, సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి మహమూద్ మక్బూల్ జానీ – రూహి దంపతులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము... ఈ సందర్భంగా సయ్యద్ రూహి మాట్లాడుతూ ఇలాగే మాపై ప్రేమ ఎప్పటికి కొనసాగాలని కోరుకుంటున్నాము



## పురాణాపుల్‌లో భక్తిశ్రద్ధలతో 36వ వారం భగవద్గీత పారాయణం

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 22 ( వార్త వేదిక సూర్య):**
పురాణాపుల్ కార్వాన్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్య వైశ్య భవన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో మహిళలు 36వ వారం భగవద్గీత పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తి గీతాలతో కొలతలు ఆడి ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, భగవద్గీత పారాయణం





ద్వారా మనసుకు శాంతి లభించడమే కాకుండా జీవనానికి సరైన మార్గదర్శనం లభిస్తుందని అన్నారు. ప్రతి వారం క్రమం తప్పకుండా గీత పారాయణం చేయడం వల్ల కుటుంబాల్లో సద్గుణాలు పెరిగి, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం విస్తరిస్తుందని తెలిపారు. మహిళలు ఐక్యంగా ఇలాంటి భక్తి కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రశంస నీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని నిర్ణయించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పాల్గొన్న మహిళలు అభినందించారు. ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆర్య వైశ్య భవన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళల భాగస్వామ్యంతో భగవద్గీత పారాయణం వంటి కార్యక్రమాలు జరగడం ఆనందకరమని, దీనివల్ల సమాజంలో సత్సంస్కారాలు, ఆధ్యాత్మిక విలువలు మరింత బలపడతాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు ట్రస్ట్ సంపూర్ణ సహకారం అందిస్తుందని, ప్రజలు విస్తృతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సమాజంలో దోపిడి వ్యవస్థ సమూలంగా పోవాలి

**- బి.ఆర్.ఎస్ నాయకుల డిమాండ్**

**మైలర్‌దేవ్‌పల్లి జనవరి 22 (వార్త వేదిక సూర్య):**
బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన "మీ సమస్య - మా బాధ్యత, ప్రజలతో ప్రజల కోసం" కార్యక్రమంలో భాగంగా నార్సింగి రోడ్డు వినాయక నగర్, కులీ కుతుబ్ షాయి కాలనీ ప్రాంతాల్లో నాయకులు పర్యటించారు.

ఈ సందర్భంగా దిగువ, మధ్యతరగతి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. నార్సింగి రోడ్డు వినాయక నగర్‌లోని ఒక చిన్న కిరాణా దుకాణంలో పనిచేస్తున్న 70 ఏళ్ల వృద్ధురాలిని కలిసిన నాయకులకు ఆమె గుండె కరిగించే వేదనను వెళ్లబోసుకుంది.

కుటుంబ సభ్యుడి అనారోగ్యంతో ఆసుపత్రి ఖర్చులకై సుమారు నాలుగు లక్షల రూపాయలు ఖర్చయినప్పటికీ, ప్రభుత్వాలు గొప్పగా ప్రచారం చేసే ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల లబ్ధి అందలేదని తెలిపింది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కేవలం రూ.45 వేయిలే మంజూరయ్యాయని, మిగిలిన అప్పులు తీర్చేందుకు ఈ వయస్సు లోనూ పనిచేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేసింది.స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని, కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ అని చెబుతున్నా, సామాన్య ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు అందని పరిస్థితి నెలకొందని స్థానికులు తీవ్ర




అసంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే నార్సింగి రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనాల రాకపోకల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దుమ్ముధూళి కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడం వల్ల రాత్రివేళ మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాపోయారు.ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, జై రామ్, సుమనళిని, షేక్ ఆరిఫ్, హుసన్, బాలకృష్ణ, రేఖ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వసంతపంచమి పేరుతో అక్రమ అడ్మిషన్లు

**విద్య వ్యాపారం కాదు**

**టీఎస్సేవో రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్**

**మైలర్‌దేవ్‌పల్లి జనవరి 22 ( వార్త వేదిక సూర్య):** వసంత పంచమి వంటి పవిత్రమైన పండుగను అడ్డంగా పెట్టుకుని, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేపట్టి తల్లిదండ్రుల నుంచి డొనేషన్లు వసూలు చేస్తున్న ఘటనలపై టీఎస్సేవో రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం శంషాబాద్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ,"వసంత పంచమి అనేది విద్య, జ్ఞానానికి ప్రతీక. అలాంటి పండుగను వ్యాపారంగా మార్చి ముందస్తు అడ్మిషన్లు, డొనేషన్లు వసూలు చేయడం చట్టవిరుద్ధం. విద్య వ్యాపారం కాదు ? అది బాధ్యత, సేవ" అని స్పష్టం చేశారు. విద్యాశాఖ నిర్ణయించిన అడ్మిషన్ నిబంధనలు, కాలపరిమితులను ఉల్లంఘిస్తూ పిల్లల భవిష్యత్తు పేరుతో తల్లిదండ్రులపై ఒత్తిడి పెంచే విధానాలు అమలు చేయడం పూర్తిగా తప్పని ఆయన పేర్కొన్నారు.



విద్యను వ్యాపారంగా మార్చి, సామాన్య మధ్యతరగతి కుటుంబాలను దోపిడీ చేయడం ఆపాలని హెచ్చరించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,"మీ పిల్లల భవిష్యత్తును నిబంధనలకు విరుద్ధంగా ఎవరూ దోచుకోనివ్వకండి. ప్రభుత్వ నిబంధనలే పిల్లలకు రక్షణ కవచం" అని విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యాశాఖ అధికారులను గౌరవపూర్వకంగా ప్రస్తావిస్తూ,"నిబంధనలను కఠినంగా అమలు చేస్తారని మాకు పూర్తి విశ్వాసం ఉంది. అక్రమ అడ్మిషన్లు, డొనేషన్ల వసూళ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.చివరగా ఆయన మాట్లాడుతూ, "న్యాయమైన, నాణ్యమైన విద్య కోసం విద్యాశాఖ, తల్లిదండ్రులు, సమాజం కలిసి పనిచేయాలి. విద్యార్థుల హక్కుల కోసం టీఎస్సేవో ఎప్పుడూ ముందుంటుంది" అని తెలిపారు. ఈ ప్రెస్ మీట్‌లో టీఎస్సేవో సభ్యులు సర్వజిత్, నికేతిన్, విశ్వంత్, శ్రీధర్, గజానంద్, ఉదయ్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ చొరబాటుదారులతో హైదరాబాద్ భద్రతకు ముప్పు

**ఈ నెల 24న బాలాపూర్ గణేష్ చౌక్ వద్ద 'ధర్మ రక్షణ సభ': చేడం వెంకటరమణ గుప్తా**

**మైలర్‌దేవ్‌పల్లి జనవరి 21 ( వార్త వేదిక సూర్య):**
విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరం అక్రమ చొరబాటుదారుల కారణంగా తీవ్రమైన భద్రతా సవాళ్లను ఎదుర్కొంటోందని బీజేపీ సీనియర్ నాయకులు చేడం వెంకటరమణ గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ వలసలపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 24వ తేదీన బాలాపూర్ గణేష్ చౌక్ వద్ద 'ధర్మ రక్షణ సభ' నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.బుధవారం బాలాపూర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బంగ్లాదేశీ మరియు రోహింగ్యా అక్రమ వలసదారులు నగరంలో విస్తృతంగా స్థిరపడటం వల్ల జనాభా సమతుల్యత, సామాజిక శాంతి, జాతీయ భద్రతపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. అక్రమంగా ఆధార్ కార్డులు, ఓటర్ ఐడీ కార్డులు పొందుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు చేశారు.
డీఆర్‌డీఎల్, ఆర్‌సీఐ వంటి కీలక రక్షణ సంస్థల పరిసర ప్రాంతాల్లో అక్రమ కాలనీలు విస్తరిస్తుండటం దేశ భద్రతకు ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. అలాగే యువతను మత్తుపదార్థాలకు అలవాటు చేసే నెట్‌వర్కులు,



సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే కార్యకలాపాలపై ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించ చాల్సిన అవసరం ఉందన్నారు.
సమాజంలో ఐక్యత, శాంతి అత్యంత అవసరమని పేర్కొన్న వెంకటరమణ గుప్తా, ప్రజలు శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలని సూచించారు.
ఈ నేపథ్యంలో నిర్వహించనున్న 'ధర్మ రక్షణ సభ'కు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆందోళనను స్పష్టంగా వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# ఎలక్ట్రికల్ ఎడి మహేష్‌కు కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల వినతి

**సికింద్రాబాద్ జనవరి 22(వార్త వేదిక సూర్య):**
సీతాఫలమండిలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో డివిజన్‌కు సంబంధించిన పలు సమస్యలపై ఏడి మహేష్ ను కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాలలో ట్రాన్స్ఫార్మర్లు రక్షణ చర్యలు లేకుండా నివాస గృహాల మధ్య ఉండటంతో ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ తక్షణమే పెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని, అవసరమైన చోట్ల కరెంట్ పోల్స్‌ను మార్చాలని ఆమె కోరారు. అలాగే ఇండ్ల మధ్యలో, భారీ భవనాల ముందు వెళ్తున్న 11 కేవీ లైన్ వైర్లు కూడా సరైన రక్షణ చర్యలతో ఉండేలా చూడాలని, భవిష్యత్తులో ఎలాంటి



ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎడి మహేష్, ఎఈ శ్రీకాంత్ బిఆర్ఎస్ నాయకులు బాలాజీ ఉన్నారు. అనంతరం..చిలకలగూడ లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రి వద్ద నీరు నిలుస్తుందని స్థానికులు కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఆ ప్రాంతానికి వెళ్ళి పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు జహంగీర్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు సహించను


**మైలర్ దేవ్‌పల్లిలో రూ.20 లక్షల డ్రైనేజ్ పైప్‌లైన్ పనులకు నియోజకవర్గం ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభం**

**ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు వేగంగా పూర్తి చేయండి**

**మైలర్‌దేవ్‌పల్లి జనవరి 22 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్ర నగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లో మెహఫిల్ బ్యాక్‌సైడ్ ప్రాంతం మరియు మైలర్ దేవ్‌పల్లి ప్రధాన గ్రామం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులలో భాగంగా భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ నూతన పైప్‌లైన్ పనులను గురువారం ప్రారంభించారు.ఈ పనులు దాదాపు రూ.20 లక్షల వ్యయంతో చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి , హెచ్‌ఎమ్‌డబ్ల్యుఎస్ & ఎస్‌బి అధికారులు మరియు పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎక్కడా నాణ్యత లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిం





చడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. అభి వృద్ధి పనుల్లో నాణ్యత కొరవడితే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎమ్‌డబ్ల్యుఎస్ ఢ ఎస్‌బి డీజీఎం ఖదీర్ లోక్ నాథ్, స్థానిక బస్తీ నాయకులు పిల్లి శేఖర్ యాదవ్, కుంబ యాదయ్య, జగన్ యాదవ్, అయిటి పాముల మల్లిఖార్జున్, అయిటి పాముల దయానంద్, రామిడి మధుసూదన్ రెడ్డి, ఎన్.శంకర్ రెడ్డి, గుమ్మడి రవీందర్ రెడ్డి, కే.ఎన్. ఉమామహేశ్వర్ జీ, కే.ఎన్. దయానంద్ జీ, మజర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం

**- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**చౌటుప్పల్, జనవరి 22(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 200 కోట్ల నిధులు తెచ్చానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పడం అవాస్తమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 200 కోట్ల నిధులు తెచ్చానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పడం అవాస్తమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్య మని విమర్శించారు. తన పాలనా కాలంలోనే ఈ ప్రాంతానికి



అధిక నిధులు తెచ్చినట్లు ఆయన తెలిపారు. తేని నిధులను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తానే తెచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఒకవేళ ఆయన నిధులు తీసుకొచ్చినది వాస్తవమే అయితే నిధుల జీఓ కాపీలను చూపించాలన్నారు. ఈ నిధులపై బహిరంగ చర్చకు తాను



సిద్ధమని సవాల్ విసిరారు. గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిన వంద పడకల దావఖాన, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

వంద పడకల ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన పనులే ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఇంతవరకు వాటి వైపు కూడా చూడడం లేదన్నారు. తన హయాంలోనే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంకులు, స్మశాన వాటికలకు నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. అయినా వాటి పనులు కొన్ని ఇంకా పూర్తి కాలేదని అగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా లక్కారం లోద్ది కుంటకు మూసి జలాలను తరలిస్తానని గెలవగానే మాట ఇచ్చి తప్పాడన్నారు. రైతులు డబ్బులు వేసుకుని, దివిస్ పరిశ్రమ పైసలిస్తేనే ఎమ్మెల్యే పనులు ప్రారంభించడానికి ముందు కొచ్చారని ఆయన స్పష్టం చేశారు. ఇన్ని రోజులు ఈ పనులు ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు.

ఫ్లై ఓవర్ పనులు ఆలస్యం అవ్వడంతో చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దుమ్ము, దూలికి వ్యాపారాలు నడుపుకునే పరిస్థితి లేదన్నారు. ఈ మున్సిపాలిటీ మంచినీటి కోసం అమృత్ పథకంలో భాగంగా రూ.25 కోట్ల




నిధులు తన హయాంలో తెచ్చిన ట్యాంకుల నిర్మాణం పూర్తి కాలేదు అన్నారు. అంతేగాకుండా బెల్ట్ దుకాణాల బంద్ మాటలకే పరిమితమైందన్నారు. రాష్ట్రంలో ఒకలా ఎక్సైజ్ పాలసీ ఉంటే మునుగోడులో ఇంకోలా ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు.

## బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి మా ప్రత్యేక కృతజ్ఞతలు



**తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మీసాల సైదులు**

**నల్లగొండ, జనవరి 22 (వార్తా వేదిక సూర్య):**
బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మీసాల సైదులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నల్గొండ జిల్లా కలెక్టర్ కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. నల్గొండ జిల్లా కలెక్టరేట్ క్వార్టర్స్‌లో "తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్స్" పోస్టర్‌ను ఆవిష్కరించినందుకు మేము ఎంతో గర్వంగా, ఆనందంగా భావిస్తున్నాము. ఈ ఫౌండేషన్ కోర్స్ ద్వారా వార్షిక ఆదాయం రూ. 3 లక్షల లోపు ఉన్న అర్హులైన అభ్యర్థులకు, అన్ని పోటీ పరీక్షలకు, వసతి, భోజనంతో ఉచిత శిక్షణ అందించడం నిజంగా అభినందనీయం. ఈ అవకాశం చదువు పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతకు మాత్రమే కల్పించబడినది. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఇది వర్తించదు. నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ స్వర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఎందరో యువత జీవితాల్లో వెలుగులు నింపుతాయని విశ్వసిస్తున్నాము అన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల అభివృద్ధి కొత్త దశలోకి..

**ప్రతి పైసా విద్యార్థుల భవిష్యత్తు కోసం**

**విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన**

**ఎమ్మెల్యే బాలు నాయక్**

**దేవరకొండ జనవరి 22( వార్త వేదిక సూర్య):**
దేవరకొండ మండలంలోని ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పీఎండాజగు నిధుల నుండి మంజురు అయిన రూ.02 (రెండు )కోట్లతో అదనపు తరగతి గదులు నిర్మాణానికి, రూ. 80 లక్షలతో బోధన సిబ్బంది కోసం ప్రత్యేక గదుల నిర్మాణ పనులకు అధికారులు , ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్తాపన చేసిన దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా అదనపు తరగతి గదులను నిర్మిస్తున్నామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

తరగతి గదుల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు.

దశల వారీగా అన్ని పాఠశాలలు అభివృద్ధి చేయడం జరుగుతుందని, విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పేదలందరికీ మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ద పెట్టారన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ లక్ష్య సాధన దిశగా చదువుల్లో రాణించాలన్నారు.





గిరిజనులకు సమగ్రాభివృద్ధి కల్పించడం, పేదల సొంతింటి కలను నెరవేర్చడం, వారి పిల్లలకు నాణ్యమైన అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందించడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

అసాధ్యం అన్నది సాధ్యం చేసి చూపడమే మా ప్రభుత్వ లక్ష్యం. పేద, మధ్యతరగతి మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఎంతటి భారాన్నైనా మోసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రుణాలతో పాటు శిక్షణ అందించి, మహిళలను చిన్న-మధ్య తరహా పరిశ్రమల వైపు నడిపిస్తూ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సుల లీజులు, పెట్రోల్ బంకుల యాజమాన్యం మహిళా సంఘాలకే అప్పగించాం.

ఇందిరా మహిళా డెయిరీలో మహిళలే వాటాదారులు. పాలు నుంచి అనుబంధ ఉత్పత్తుల వరకు అన్ని కార్యకలాపాలు



మహిళల చేతులలోనే అనంతరం పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణి చేయడం జరిగింది.దేవరకొండ నియోజక వర్గంలో 149 గ్రామంలో 14.90 కోట్ల రూపాయలతో వివో బిల్డింగ్ మంజూరు కాగా త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. మహిళల ఆత్మగౌరవం, ఆర్థిక బలం, సమాన అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రభుత్వం నుంచి మంజూరు అయిన స్ప్రింక్లర్స్ ను రైతులకు పంపిణీ చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయని డైవర్షన్ పాలిటిక్స్

**-మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి నోటీసులు ఇవ్వడం సరికాదు**

**-కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు కేసులు బనాయించి వారికి నోటీసులు ఇచ్చి కక్ష రాజకీయాలు చేస్తున్నారని.**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శునక ఆనందం పొందడానికి మాజీ మంత్రులకు నోటీసులు**

**-కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రులు కేటీఆర్ ,మాజీ మంత్రి హరీష్ రావు వెంట్రుక కూడా పీకలేరు**

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జనవరి 22(వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయని



డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఇస్తున్నారని తెలిపారు.

గురువారం దేవరకొండ పట్టణంలో పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి నోటీసులు ఇవ్వడం సరికాదు అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు కేసులు బనాయించి వారికి నోటీసులు ఇచ్చి కక్ష రాజకీయాలు చేస్తున్నారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రులు కేటీఆర్ ,మాజీ మంత్రి హరీష్ రావు వెంట్రుక కూడా పీకలేరు అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శునక ఆనందం పొందడానికి మాజీ మంత్రులకు నోటీసులు అని,ఈ నోటీసులలో పస లేదు అని వీటితోని ఏమీ కాదు అని వీటి ద్వారా మాజీ మంత్రి కేటీఆర్ గారిని ఏమి చేయలేరు అని తెలిపారు.






## ట్రెజరీ కార్యాలయంలో శిక్షణ

**చౌటుప్పల్, జనవరి 22(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయ కాపీ పరిధిలోని డి.డి.ఓ.లకు గురువారం ట్రెజరీ కార్యాలయం చౌటుప్పల్ ఈ వోచర్స్, ఈ సిగ్నేచర్ బిల్లుల రూపకల్పన గురించి శిక్షణ ఇచ్చారు. ఐ.ఎఫ్.ఐ.ఎం.ఎస్. పోర్టల్ లో వాటిని ఎలా సబ్మిట్ చేయాలో కూడా వివరించారు. ఈ సందర్భంగా సహాయ కోశాధికారి, కృష్ణమోహన్ మరియన్ మరి మరియు ఉప కోశాధికారి, బి.శ్రీనివాస్ మాట్లాడుతూ కాగిత రహిత ఆన్లైన్ చెల్లింపుకు ప్రతి ఒక్కరు సహకరించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, అకౌంటెంట్ మల్లికార్జున్ ధనలక్ష్మి,అక్షయ్,మరియు డీ.డీ.వో.లు జూనియర్ అసిస్టెంట్ శిరీషా,తదితరులు పాల్గొన్నారు.

## పంతంగి ఉపసర్పంచ్‌ని సన్మానించిన, ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిబోయ లింగస్వామి మాదిగ

**చౌటుప్పల్, జనవరి 22(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ వార్త వేదిక సూర్య ఇటీవలే పంతంగి గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్నికై నెల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉప సర్పంచ్ బోయ సదానందం గారిని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి గారి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ యార్డులో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ నూతనంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన దళిత బిడ్డలు భవిష్యత్తు



తరాలకు ఆదర్శంగా ఉండేలా పాలన కొనసాగించాలని అన్నారు సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.
కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ తాళసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్, వికలాంగుల సంఘం జిల్లా నాయకులు, గడ్డం ప్రభాకర్, దళిత సంఘం సీనియర్ నాయకులు బోయ కుమార్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జనవరి 22(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజా ప్రతినిధులతో కలిసి ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి,వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా డాక్టర్లు, సిబ్బంది చూసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలను అందించాలని డాక్టర్లకు

సూచించారు. ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు రోగులను పరిశీలిస్తూ ఉండాలని, అలసత్వం వహించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించి,వైద్యులు సమయపాలన పాటించాలని తెలిపారు.అనంతరం రోగులకు అందించే ఆహార నాణ్యతను పరిశీలించి,స్వయంగా భోజనం చేయడం జరిగింది.

వారితో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## చిరు మూవీలో కృతిశెట్టి

వాల్తేరు వీరయ్య' తర్వాత అగ్ర కథానాయకుడు చిరంజీవి, దర్శకుడు బాబీ కలిసి మరో సినిమా చేయబోతున్నారు. కూతురు సెంటిమెంట్ ప్రధానంగా సాగే కథతో ఈ చిత్రం రూపొందనున్నట్లు సమాచారం. ఇందులో కూతురు పాత్ర కోసం కృతిశెట్టి ఎంపిక దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. ఈ సినిమాలోనే మలయాళ స్టార్ మమ్ముట్టి కూడా ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. దీనిపై త్వరలోనే ప్రకటన రానుంది.





## బోర్డర్-2 విడుదలకు గల్ఫ్ దేశాలు నిరాకరణ?

సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'బోర్డర్ 2' జనవరి 23న శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఆరు గల్ఫ్ దేశాల్లో 'బోర్డర్ 2' పై నిషేధం విధించినట్లు వార్తలు వస్తున్నాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈ లోనూ 'బోర్డర్ 2'ను నిషేధించినట్లు తెలుస్తోంది. గల్ఫ్‌లోని అన్ని థియేటర్లలో దీన్ని విడుదల చేయడానికి నిర్మాతలు ప్రయత్నిస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తెరకెక్కించడం వల్లే ఆయా దేశాలు దీన్ని బ్యాన్ చేసినట్లు తెలుస్తోంది గతేడాది చివర్లో విడుదలై సంచలనం సృష్టిస్తోన్న 'ధురంధర్'పై కూడా ఈ దేశాలు బ్యాన్ విధించిన విషయం తెలిసిందే. దీనిపై జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ చిత్రబృందం ప్రధాని మోదీకి కూడా లేఖ రాసింది. దీన్ని ఎక్కడైనా విడుదల చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఆ దేశాల్లో దీనిపై నిషేధం విధించడం భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడమేనని ఆ లేఖలో మూవీటీమ్ పేర్కొంది. 'బోర్డర్ 2' విషయానికొస్తే.. భారత్- పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంతో తెరకెక్కిన హిట్ మూవీ 'బోర్డర్' 28 ఏళ్ల తర్వాత దానికి సీక్వెల్‌గా రూపొందింది సన్నీ దేవోల్ ప్రధాన పాత్రలో తొలి పార్ట్‌ను జె.పి.దత్తా తెరకెక్కించగా.. రెండో భాగాన్ని అనురాగ్ సింగ్ రూపొందించారు. సీక్వెల్‌లో వరుణ్ ధావన్, దిల్జీత్ దొసాంజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## 26న డేవిడ్ రెడ్డి ఫస్ట్ లుక్ విడుదల

మంచు మనోజ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చేసింది. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న మనోజ్, ఇప్పుడు తన తదుపరి ప్రాజెక్ట్‌తో బాక్సాఫీస్ వద్ద గట్టి దెబ్బ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డేవిడ్ రెడ్డి' కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ జనవరి 26న, అంటే రిపబ్లిక్ డే సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు మనోజ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో మెగా యాక్షన్ కోసం ఎదురుచూస్తున్న అభిమానుల్లో ఒక్కసారిగా జోష్ పెరిగింది.
ఒక భీకరమైన శకం మొదలవుతోంది అంటూ మనోజ్ పెట్టిన క్యాప్షన్ సినిమా ఏ రేంజ్ లో ఉండబోతుందో హింట్ ఇస్తోంది. ఈ చిత్రానికి హనుమ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, 'కె.జి.ఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. అంతేకాకుండా, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి, ÷ట్ మాస్టర్ సుప్రీమ్ సుందర్ వంటి అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం పనిచేస్తుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, హ్యాష్ ట్యాగ్‌లు చూస్తుంటే మనోజ్ ఈసారి మాస్ అండ్ వయోలెంట్ లుక్‌లో కనిపించబోతున్నట్లు అర్థమవుతోంది.



## ఓటిటి నెట్‌ఫ్లిక్స్‌లోకి దురంధర్

బాలీవుడ్‌లో ఎలాంటి భారీ అంచనాలు లేకుండా విడుదలై సంచలన విజయాన్ని నమోదు చేసిన లేటెస్ట్ సెన్సేషన్ 'దురంధర్'. దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో దూసుకెళ్లింది. ఇండియన్ ఆర్మీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన ఈ యాక్షన్ డ్రామా ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా రూ.1400 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ పాత్రలో నటించి మరోసారి తన స్టార్‌డమ్‌ను నిరూపించుకోగా, సారా అర్జున్ హీరోయిన్‌గా ఆకట్టుకుంది. అలాగే అక్షయ్ ఖన్నా చేసిన స్పెషల్ రోల్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. దురంధర్ మూవీ త్వరలోనే ఓటీటీలో విడుదల కానుంది. ఈ సినిమా ఓటీటీ హక్కులను ప్రముఖ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే.

తాజా సమాచారం ప్రకారం జనవరి 30 నుంచి దురంధర్ సినిమాను నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ వార్త బయటకు రావడంతో థియేటర్లలో చూడలేకపోయిన ప్రేక్షకులతో పాటు, ఇప్పటికే చూసినవాళ్లు కూడా మళ్లీ మళ్లీ చూడాలని ఆసక్తి చూపిస్తున్నారు. ఓటీటీలో ఈ సినిమాకు భారీ డిమాండ్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. థియేటర్ కలెక్షన్లతోనే కాదు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోనూ కొత్త రికార్డ్స్ క్రియేట్ చేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ఈ సినిమాకు సీక్వెల్ కూడా రాబోతున్న విషయం తెలిసిందే. దురంధర్ సీక్వెల్‌ను మార్చి 19న విడుదల చేయనున్నట్టుగా మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.



## విశాల్ మూవీ మొగుడు ప్రోమో విడుదల

తమిళ నటుడు విశాల్ మరో కొత్త సినిమాతో రాబోతున్నాడు. ఆయన కెరీర్‌లో 36వ చిత్రంగా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ఈ సినిమాకు హిట్ డైరెక్టర్ సుందర్ సి దర్శకత్వం వహించబోతుండగా.. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న నాలుగవ చిత్రమిది. ఈ సినిమాకు తెలుగులో 'మొగుడు' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఖరారు చేస్తూ ప్రోమోను విడుదల విడుదల చేసింది.

గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'మగ మహారాజు', 'మదగజరాజా', 'యాక్షన్' సినిమాల తరహాలోనే ఈ సినిమా కూడా భారీ అంచనాలతో రూపొందుతోంది. ఈ సినిమాలో తమన్నా భాటియా హీరోయిన్‌గా నటిస్తుండగా, యోగిబాబు ఒక కీలక పాత్రలో అలరించబోతున్నారు. తాజాగా విడుదలైన ప్రోమో ఫుల్ ఫన్నీగా మరియు మాస్ యాక్షన్ ప్యాక్డ్‌గా ఉంది. ముఖ్యంగా 'మొగుడులా ఉండటం ముఖ్యం కాదు.. మొగుడు మొగుడులా ఉండటమే ముఖ్యం' అంటూ యోగిబాబు చెప్పే డైలాగ్ నవ్వులు పూయిస్తోంది. ఇందులో తమన్నా భర్తను శాసించే భార్యగా కనిపిస్తుంటే, విశాల్ ఇంట్లో పనులు చేసే అమాయకపు భర్తగా నటిస్తూనే.. భార్యకు తెలియకుండా బయట విలన్ల తాట తీసే మాస్ క్యారెక్టర్‌లో అదరగొట్టాడు.




## ఇక రెగ్యులర్ ధరలకే మనశంకర్ వరప్రసాద్ టిక్కెట్లు



చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'మన శంకరవరప్రసాద్‌గారు'. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. అంతేకాదు, చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన మూవీగానూ రికార్డు సృష్టించింది. ఇప్పటివరకూ ఈ మూవీ రూ.300కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది.ఇన్ని రోజులు తెలుగు రాష్ట్రాల్లో పెంచిన టికెట్ ధరలు అమల్లో ఉండగా, ఇకనుంచి రెగ్యులర్ ధరకే టికెట్లు లభించనున్నాయి. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ మూవీకి రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు టికెట్ ధరలు పెంచుకునేందుకు పది రోజులు అనుమతి ఇచ్చాయి. ఇప్పుడు ఆ గడువు ముగియడంతో సాధారణ ధరకే టికెట్లు లభించనున్నాయి. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో అలరిస్తున్న మూవీ నేటినుంచి మరింత ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుందని చిత్ర వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. చిరంజీవి నటన, అనిల్ రావిపూడి టేకింగ్, భీమ్స్ మ్యూజిక్, చివరిలో వెంకటేశ్ మెరుపులు సినిమాను విజయపథంలో నడిపాయి. మరోవైపు ఈ మూవీ ఓవర్సీస్‌లోనూ అదరగొడుతోంది. ఇప్పటివరకూ 4.2 మిలియన్ డాలర్లు వసూలు చేసి 5 మిలియన్ క్లబ్ వైపు పరుగులు తీస్తోంది. చిరంజీవి సినీ ప్రయాణంలో అతిపెద్ద విజయంగా 'మన శంకరవరప్రసాద్‌గారు' నిలవడంపై పవన్ కల్యాణ్‌కు చెందిన పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్, చిరు బృందానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది. 'మెగా బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన సందర్భంగా చిరంజీవి గారికి, అలాగే చిత్ర యూనిట్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. చిరు అద్భుతమైన సినీ ప్రస్థానంలో ఇది మరో విజయవంతమైన చిత్రంగా నిలిచింది. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన అనిల్ రావిపూడి గారికి ప్రత్యేక అభినందనలు. చిరంజీవి, వెంకటేశ్ ఒకే తెరపై కలిసి కనిపించడం ప్రేక్షకులకు నిజంగా అపూర్వ ఆనందాన్ని కలిగించింది. భీమ్స్ సిసిరోలియో అద్భుత సంగీతం, ప్రేక్షకుల హృదయాలకు చేరువయ్యే చిత్రాన్ని అందించిన నిర్మాతలు సాహు గారపాటి, సుష్మితకు ప్రత్యేక అభినందనలు అని పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ పేర్కొంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**